
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 350 | మంగళవారం 11 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# పెట్టుబడులకు ఏపీ స్వర్గధామం





- ఆలోచనతో రండి.. పారిశ్రామికవేత్తలు కండి
- సీఎం చంద్రబాబు పిలుపు
- కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కును ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

యువత మంచి ఆలోచనలతో ముందుకు వస్తే, వారిని పారిశ్రామి కవేత్తలుగా తీర్చిదిద్దే బాధ్యత తమదని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 175 నియోజకవర్గాల్లో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి, లక్షలాది ఉద్యోగాలు సృష్టిస్తామని ఆయన ప్రకటించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మరో 17 జిల్లాల్లో రూ.873 కోట్ల వ్యయంతో 868 ఎకరాల్లో అభివృద్ధి చేసిన 49 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.25,256 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటైన 38 మెగా పారిశ్రామిక - మిగతా3లో

## కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు

- రాష్ట వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు
- ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, పాలసీలను అమలుచేయడం వల్ల పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు
- కర్నూలు ఎయిర్పోర్ట్ లో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరుగుతోంది



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కర్నూలు**

పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళ వారం రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎయిర్పోర్ట్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి - మిగతా3లో

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించాల్సిన సమయం ఆసన్నమైంది

- తిరుపతి లడ్డూ కేవలం తీపి కాదు.. ఇది ఒక ఉమ్మడి భావోద్వేగం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తిరుపతి లడ్డూని అప్యాయంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తాం
- తిరుపతి లడ్డూని ఇలా అందజేయడం వల్ల హిందువుల సమష్టి విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది
- సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరం
- లౌకికతత్వం రెండు వైపులా ఉండాలి
- హిందువుల విశ్వాసంపై రక్షణ, గౌరవంపై



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

సనాతర ధర్మ పరిరక్షణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతర ధర్మ పరిరక్షణ కోసం ఓ ప్రత్యేక బోర్డు అవసరమని పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు డిప్యూటీ సీఎం. ప్రపంచవ్యాప్తంగా హిందూ సమాజానికి, తిరుమల తిరుపతి దేవస్థానం ఒక తీర్థయాత్ర కేంద్రం కంటే - మిగతా3లో



## ప్రజాస్పందనను బలంగా వినిపిద్దాం

- రాష్ట్ర వ్యాప్త ర్యాలీలకు పార్టీలకతీతంగా అంతా కలిసి రావాలి
- పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై రేపు గట్టిగా పోరాటం చేద్దాం
- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలదలో కేంద్రాల్లో ర్యాలీలను సూపర్ సక్సెస్ చేద్దాం

**తాడేపల్లి**

ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం వైఎస్సార్‌సీపీ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ర్యాలీలకు పార్టీలకతీ తంగా అంతా కలిసి రావాలని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృ ష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రేపు చేపట్టే ర్యాలీల ద్వారా ప్రజాస్పందనను గట్టిగా వినిపిద్దామన్నారు సజ్జల. ఈ మేరకు మంగళవారం (నవంబర్11వ తేదీ) వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలతో సజ్జల టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. - మిగతా3లో

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలను సక్సెస్ చేయాలి



- పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు
- కంట్రోల్ కమాండ్ సెంటర్ నుండి పర్యవేక్షణ
- అమ్మవారి బ్రహ్మోత్సవాలకు భారత రాష్ట్రపతి గౌరవనీయులు ద్రౌపది ముర్ము రాక
- టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 11**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో పటిష్ట కార్యాచరణతో సక్సెస్ చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుచానూరు ఆస్థానమండంలో మంగళ వారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ - మిగతా2లో



## సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ఎటువంటి లోపాలు ఉండకూడదు

- ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర మంత్రుల బృందం సమీక్ష
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయడమే అంతిమ లక్ష్యం కావాలి

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, నవంబర్ 11:**

పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం... రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, - మిగతా2లో



# 13వ తేదిన జరగనున్న ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవంతం చేయండి





- పార్టీ కోసం పనిచేసిన వారికి అండగా ఉంటాం
- ఎమ్మెల్యే పరిటాల సునీత
- ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 11:** రాప్తాడు నియోజకవర్గం లోతెలుగుదేశం పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి నాయకునికి అండగా ఉంటామనిపార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కమిటీల్లో స్థానం ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలోని గ్రామ, పోలింగ్ బూత్, యూనిట్, క్లస్టర్, మండల పార్టీ కమిటీలను ఎంపిక చేసిన నేపథ్యంలో ఈనెల 13న ప్రమాణస్వీకారోత్సవం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి తన క్యాంప్ కార్యాలయంలో మండల, క్లస్టర్ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. 13వ తేదిన అనంతపురం బైపాస్, కక్కలపల్లి క్రాస్ లోని ఆర్ కన్వెన్షన్ నందు జరిగే సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కమిటీలలో ఎంపిక చేయబడిన సభ్యులందరూ వచ్చేలా చూడాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన అందరికీ కమిటీల్లో చోటు ఉంటుందన్నారు. పార్టీ అధిష్టానం కూడా ఐవీఆర్ఎస్ తో పాటు వివిధ మార్గాల్లో అన్ని పరిశీలించిన తర్వాతనే కమిటీలు ప్రకటిస్తోందన్నారు. కార్యకర్తలు జై కొట్టిన వారికే పదవులు ఉంటాయన్నారు. భవిష్యత్ లో ఈ కమిటీలు ఎలా పని చేయాలన్నది కూడా ఈ వేదిక ద్వారా దిశానిర్దేశ్యం చేస్తామన్నారు. ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరగాలని శ్రేణులకు సూచించారు...

**ఎమ్మెల్యే సునీతను కలిసిన పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యుడు వెంకటనారాయణ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు సభ్యునిగా నియమింపబడిన భూమే వెంకటనారాయణ ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. క్యాంప్ కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్చాలు అందజేసి తనకు పదవి వచ్చేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు. పార్టీలో ఇలాంటి పదవులు వస్తుంటాయని.. దీనిని అలంకారంగా కాకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయాలని సూచించారు.....

# గంజాయి మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరించాలి






- వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి
- చట్ట వ్యతిరేక అసాంఘిక శక్తులపై చర్యలు తీసుకోండి
- కేసులు తగ్గించండి... ఎన్ఫోర్స్మెంట్ వర్క్ కొనసాగిస్తూ రికవరీలు పెంచండి
- జిల్లా ఎస్పీపి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 11** :అనంతపురం జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరించాలని అసాంఘిక శక్తుల పట్ల ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని జిల్లాలో ఎక్కడ మట్కా కోడిపందాలు క్లబ్బులు జరగడానికి వీల్లేదని పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ & నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, POCSO& రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 Cr.P.C కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ NBWs, NDPS కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్షించిన ఎస్పీ జగదీష్

కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారుజిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ను కొనసాగించాలని... దొంగతనాల కేసుల్లో రికవరీలు పెంచాలని ఆదేశాలు జారీపోలీస్ స్టేషన్ల వారీగా UI కేసులు తగ్గించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని... దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

- POCSO కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య మరియు ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని... మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబంధించిన అన్ని వివరాలను CCTNS లో విధిగా నమోదు చేయాలని ఎస్పీ జగదీష్ ఆదేశించారు.లి SC/ST కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్థుల స్థితిగతులపై పరిశీలించాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ (IRAD) ద్వారా రోడ్డు ప్రమాద డేటాను విశ్లేషించి, ఎక్కువగా యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని... మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. సైబర్ సురక్ష డిజిటల్ వాహనం ద్వారా సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎస్పీ జగదీష్ సూచించారు

- ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు.
- పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలని...తద్వారా నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సులువవుతాయని సూచనలుజిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారుప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుందివృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించాలని సూచించారు.

నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ జగదీష్ అందజేశారు

- ఈ నేర సమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్ , వెంకటేశులు, మహబూబ్ బాషా మరియు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏం నాయనా.. బాగున్నావా

- రాష్ట్రం గర్వించదగిన నాయకుడు అయ్యావు సంతోషం
- ప్రజా ప్రయోజకుడైన ఆర్థిక మంత్రిని చూసి పొంగిపోయిన విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయుడు
- గురువు కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న ఆర్థిక మంత్రి



**పుట్టపర్తి:** ఆయన సాధారణ ఉపాధ్యాయుడిగా రిటైర్డ్ అయ్యారు... తన వద్ద విద్యాభ్యాసం నేర్చుకున్న ఒక విద్యార్థి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగుచేసే ఒక ఆర్థికవేత్త అయితాడని ఏనాడు ఊహించలేదు... అయితే తనకు చిన్ననాటి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని వద్దకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పైయావుల కేశవ్ ... తన గురువుకు కాళ్లు మొక్కి ఆశీర్వాదం కోరాడు... ఈ సంఘటన పవిత్ర ఆధ్యాత్మిక పట్టణమైన పుట్టపర్తిలో చోటుచేసుకుంది...

ఉపాధ్యాయుడు గంగాధర శాస్త్రి వద్ద చిన్ననాట మంత్రి పయ్యావుల కేశవ్ విద్యాబుద్ధులు నేర్చుకున్నారు... పుట్టపర్తి లోని శాంతి నిలయంలో గంగాధర్ శాస్త్రి ఉంటున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే ఆర్థిక మంత్రి అక్కడికి వెళ్లి విద్యార్థి దశలో ఆ గురువుతో అనుబంధాన్ని పంచుకున్నారు... ఈ మధ్యకాలంలో తనకు అమితానందం కలిగించిన దినం తన గురువును కలవడమేనని ఈ సందర్భంగా మాంత్రి భావోద్వేగానికి గురయ్యారు... మంత్రి వెంట సీనియర్ టిడిపి నాయకులు రాయల్ మురళి ఉన్నారు..

## కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు

- జ్ఞానప్రదీపం కార్తీకదీపం అంటూ దీపారాధన చేసిన భక్తులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అనపర్తి నవంబర్ 11:** అనపర్తి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్తీకదీప కాంతులతో వెరజిల్లింది. భక్తులు తమ కోర్కెలు తీర్చే జ్ఞానాన్నివోసగ మంటూ ఆ పరమేశ్వరుడిని వేడుకుంటూ కార్తీక దీపాలు వెలిగించారు. మూడో సోమవారం పురస్కరించుకుని అత్యంత వైభవంగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. శివలింగ ఆకృతి స్వస్తిక్ ఆకృతి పద్మం ఆకృతిలో తీర్చిదిద్దిన దీపాలను అధిక సంఖ్యలో శివ నామ స్మరణతో ఈ కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా వెంకటేశ్వర స్వామి అలంకరణ దారుణ్ణి ఏర్పాటు చేశారు. అలంకరణ శివాలయం ఆలయ అర్చకులు కామేష్ శర్మ ప్రకాష్ శర్మ గ్రామ పురోహితులు నేత్రుత్వంలో ఎమ్మెల్యే దంపతులచే స్వామివారి పల్లకి ఊరేగింపు ఆకాశదీపం కార్తీక దీపోత్సవ పూజ కార్యక్రమం నక్షత్ర హారతులు ఘనంగా నిర్వహించారు. జ్యోతి స్వరూపుడైనా శ్రీ ఉమా రామలింగేశ్వరుని భక్తులు తన్మయత్వంతో సందర్శించుకున్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కార్తీక మాస దీపోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శ్రీమతి మహాలక్ష్మి



దంపతులు ప్రత్యేక పూజలు అనంతరం ఈ దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ చైర్మన్ ప్రత్యేక శ్రద్ధతో వచ్చిన భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా వచ్చిన భక్తులందరికీ ప్రసాదం అందేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి, ఆలయకార్యవర్గ సభ్యులు శివమాలదారులు, అయ్యప్ప మాలదారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వేశ్వరస్వామి వారి సన్నిధిలో మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక పూజలు




**విశాఖపట్నం జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 11:** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం ఉదయం జగదాంబ జంక్షన్ సమీపంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానమును సందర్శించి పరమశివునికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళు మంత్రి వాసంశెట్టికి దేవస్థానం వద్ద ఘన స్వాగతం పలికారు.వాసంశెట్టి శ్రీ విశ్వేశ్వరస్వామి వారికి విశేష అర్చనలు నిర్వహించారు. ఆలయ ఇంచార్జి ప్రధాన అర్చకులు బాదంపూడి విశ్వేశ్వరరావు, బాదంపూడి సదాశివ,బాదంపూడి ప్రసాద్ లు మంత్రిచే ప్రత్యేక పూజలు చేయించారు. మంత్రికి పరివెట్టం చుట్టి పండిత ఆశీర్వచనం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ రావి చెట్టు చెంతన ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకుని దీపారాధన చేశారు. ఆలయంలో దాదాపు అరగంటకు పైగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ అడపా దేముళ్ళు, ఉద్యోగి రామారావులు మంత్రికి ఘన వీడ్కోలు పలికారు.

## రోటరీ క్లబ్ సేవలకు అభినందనలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 11:** ధర్మవరం రోటరీ క్లబ్ తరుపున ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి పలువురి అభినందనలు పొందారు. ఈ విషయం ధర్మవరం రోటరీ క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ డి. నాగభూషణ తెలిపారు. ఇందుకు గాను తమ రోటరీ క్లబ్ బృందం సహకరిస్తున్నారని ఆయన అన్నారు. సేవయే లక్ష్యం గా ధర్మవరం రోటరీ క్లబ్ కంటి చూపు లేని వారికి కంటి చూపు ప్రసాదిస్తూ పేదల సేవలో పాలు పంచుకుంటోందని అన్నారు.

## నర్సిపూడి -ఎదురుమూడి గ్రామ వాసులకు తీరుతున్న రహదారి కష్టాలు

- రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 11:** గత ఆరున్నర ఏళ్లుగా ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే నర్సిపూడి నుండి ఎదురుమూడి గ్రామ ప్రజలు నిత్యం నరకం చూసేవారు. నిత్యావసరాలకు, వ్యాపార వాణిజ్య రంగాల వారు ఈ రహదారి గుండా ప్రయాణించాల్సిందే. ఈ గ్రామాల ప్రజలు పడుతున్న కష్టాలుచూసి నర్సిపూడి టిడిపి ఇంచార్జి రాయుడు వెంకటస్వామి(బాబ్జి), దున్నే స్వామి నాయుడు స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లడంతో అయన స్పందించి సుమారు రు. 3.85 లక్షల రూపాయలతో వ్యాయంతో బీ టి(తారు) రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు మరియు కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నర్సిపూడి గ్రామ ప్రజలు టీడీపీ నాయకులు దున్నే స్వామి నాయుడు,రాయుడు వెంకటస్వామి(బాబ్జి) చేసిన కృషికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు కూటమి శ్రేణులు కార్యకర్తలు సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

- నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ రామ్మోహన్



**రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 11:** మండలంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం(పీజీఆర్ఎస్) రాప్తాడు నియోజకవర్గ నోడల్ ఆఫీసర్ ఎం.రామ్మోహన్ ఆదేశించారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి యందు స్వీకరించిన గత మూడు నెలల అర్జీలను పరిష్కరించిన విధానంపై ఆయన రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆడిట్ నిర్వహించారు. ఏ ఏ సమస్యల పైన అర్జీలు ఇచ్చారు వారితో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యిందా లేదా అని పరిశీలించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కాకుంటే వాటిని రీ ఓపెన్ చేసి పరిష్కారానికి మళ్లీ చర్యలు చేపడతామన్నారు. ఇప్పటివరకు 113 అర్జీలు వచ్చాయని, వాటిపై సమీక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి. విజయకుమారి, డీటీ చెన్నకేశవులు, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఘనంగామౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 11:** జాతీయ విద్యాదినోత్సవం పురస్కరించుకొని భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, పేరా రామచంద్రపురం లో ప్రధానోపాధ్యాయులు శ్రీ శీలా జయరాం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు L.రామకృష్ణ మౌలానా అబుల్ కలాం అజాద్ జీవితచరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హిందూ, ముస్లింలు ఐక్యత కోసం మౌలానా కృషి మరువలేనిది

**- అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ**

**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 11:** హిందూ ముస్లింల ఐక్యత కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి మరువలేనిదని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. టవర్ క్లాక్ వద్ద ఉన్న అబుల్ కలాం విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ భవన్ లో జరిగిన మౌలానా జయంతి, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలు లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా దినోత్సవంలో విద్యాశాఖ మంత్రి ఫోటో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం ఫోటో అధికారిక కార్యక్రమాల్లో పెట్టరా అంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి పునరావృత్తం కాకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం రావడంలో మౌలానా పాత్ర చాలా కీలకం అన్నారు. ఆ రోజుల్లో బ్రిటిష్ వారు హిందూ



ముస్లింల ఐక్యతను దెబ్బతీశారన్నారు. అప్పట్లోనే పత్రికలను స్థాపించి హిందూ, ముస్లింల ఐక్యత కోసం పని చేశారన్నారు. ఖిలాఫత్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల చురుగ్గా పాల్గొన్నారన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎంతో కీలకమన్నారు. విద్యను ఆయన ప్రోత్సహించడం వలనే ఈరోజు దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మౌలానా అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. బ్రిటిష్ వారి జాతి వివక్ష



విధానాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. మహాత్మా గాంధీజీతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ విద్యా కేవలం అక్షరాస్యతగా కాకుండా దేశాభివృద్ధికి, వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడే సాధనంగా ఉపయోగపడుతుందని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆజాద్ జీవితం, ఆయన ఆదర్శాలు, దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.

# ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తోంది

**- పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర అభివృద్ధి నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుంది : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు**

**అంకుశం ప్రతినిధి కళ్యాణదుర్గం, నవంబర్ 11:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పెదఈర్లపాడు నుండి 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు వర్చువల్ గా చేసి పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని దిశా నిర్దేశం చేయగా.. Ecoren కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కి సంబంధించిన దేశ్రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ఓ2 పవర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ లకు శంఖుస్థాపన కార్యక్రమం కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదిక వెనక పైపు గల మైదానంలో ఏర్పాటు చేయగా.. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, ఆర్డీవో వసంత బాబు, నెడ్ క్యాప్ పిడి శివ శంకర్, మునిసిపల్ కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ecoren డెవలపర్స్ కి సంబంధించిన దేశ్ రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అమిత్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రమే కాకుండా, దేశానికి కూడా ఎంతో



ముఖ్యమయినది అని, అన్ని విధాల సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే సురేంద్ర కి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఓ2 పవర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అశ్విన్ మాట్లాడుతూ 201.30 మెగా వాట్ల పవన విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చేపడుతున్నామని, ఇది వారి కంపెనీకి తమ మొదటి ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అని కృతజ్ఞతలు తెలిపారు. లిస్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నేడు పలు ఎంఎస్ఎంఈ పార్కులను, పరిశ్రమలకు శంఖు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారని చేశారని ఎంతో తెలిపారు. అలాగే మన ప్రాంతంలో కూడా పలు కంపెనీలు, ఇన్వెస్టర్ లు పెట్టుబడి



పెడుతున్నారు.. ఎంతో సంతోషంగా ఉంది. గత అయిదేండల్లో ఎలాంటి కంపెనీల పెట్టుబడులు తీసుకురాలేదని అన్నారు. మన జిల్లాలో రైతులందరూ సహకరించాలి. పరిశ్రమలు వస్తే అభివృద్ధి, ప్రత్యక్ష మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. రైతులకు నేరుగా నష్ట పరిహారం చెల్లించడం చేయాలని, మధ్యవర్తులను నమ్మరాదన్నారు.

ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం తహసీల్దార్ భాస్కర్, కంబదూరు తహసీల్దార్ బాల కిషన్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం..

**- : రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి పెట్టుబడులు తీసుకొస్తున్నాం..**

**- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 11 :** ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పెదఈర్లపాడు నుండి మంగళవారం 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు, శంఖు స్థాపనలు చేసే కార్యక్రమంలో వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అనంతపురము నగరంలోని జెఎన్టీయూ మార్గంలో ఉన్న సిరికల్చర్ కార్యాలయంలోని ప్రాంగణంలో ఏపీఐఐసీకి సంబంధించి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు శంఖుస్థాపన చేసే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ



మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొనగా.. ముందుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, తదితరులతో కలసి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు సంబంధించిన శిలాఫలకాన్ని మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ఆవిష్కరించారు




- ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ 24వ వార్డు కార్పొరేటర్ రామాంజనేయులు, బెస్త కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పవన్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, ఆర్డీఓ కేశవనాయుడు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ నాగ కుమార్, మేనేజర్లు సాయిసాగర్, శివ మోహన్ కృష్ణ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ నరసింహులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్బంగా వారి చిత్ర పటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**- స్వాతంత్ర్య సమర యోధుడు,భారత తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఘననివాళి**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 11:** భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఆయన విద్యా శాఖ మంత్రి గా 11 సంవత్సరాలు భారతదేశానికి వారు సేవలు అందించడం జరిగింది.ఆయన మంత్రిగా ఉండగా అనేక సంస్కరణలు విద్యా వ్యవస్థలో తీసుకురావడం జరిగింది. అంతకుముందు ఏదైతే బ్రిటిష్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన సంస్కృతి, కళలు, సంప్రదాయాలు వాటిని పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేశారు. అదే విధంగా ఈవేళ ఐఐటి లు ఉన్నాయో ఐఐటీ ఖర్గపూర్ లో మొదటిగా ఏర్పాటు చేయడం ద్వారా ఆ సంస్కరణలు తీసుకురావడం, అదే విధంగా దేశం వ్యాప్తంగా ఉన్న యూజీసి సంస్థలను తీసుకురావాడం, అనేక విధాలుగా భారత విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకురావడంలో కృషి చేశారు. అదే విధంగా వందేమాతరం నాలుగు రెండు చరణాలులో మాత్రమే



ఉంచాలి అనే సమస్య వచ్చినప్పుడు కూడా ఆరోజు ఆయన నాలుగు చరణాలు ఉండాలి అనేది వారు ఆరోజు కూడా ఆయన గొంతు ఎత్తి చాటడం జరిగింది. అటువంటి మహానుభావుడు ఏదైతే భారతదేశానికి సేవలు చేసారో వారి స్మృతికి అంజలి ఘటిస్తూ,అటువంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకోవాలని అందరికి విజ్ఞప్తి చేస్తూ, వారి జయంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగిందన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల,రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే వై ఎస్ ఆర్ సి పి ప్రజా ఉద్యమ ర్యాలీ

**- ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి**



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 11:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ నవంబర్ 12 వ తేదీన (బుధవారం) ఉదయం 9:00 గంటలకు ధర్మవరం పట్టణంలో చేపట్టే వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్లను విడుదల చేసిన కేతిరెడ్డి.ఈ ర్యాలీ ని జగన్ అభిమానులు, వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు..

**- 5,గురు వ్యక్తులు అరెస్టు..**

**రూ,10,150,నగదు స్వాధీనం..**



**అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 11:** సత్య సాయి జిల్లా ఎస్ పి ఎస్. సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు మంగళవారం ధర్మవరం రూరల్ పరిధిలోని బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న రాబడిన సమాచారం మేరకు ఈరోజు ధర్మవరం రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి 5,గురు పేకాటరాయలను అరెస్టు చేయడంతో పాటు రూ ,10,150, నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేస్తూ జరగబోయే నిరసన ర్యాలీ విజయవంతం చేయండి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 11:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు (నవంబర్ 12, బుధవారం) అనపర్తి నియోజకవర్గంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 08:00 గంటలకు అనపర్తి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కార్యకర్తలు అందరూ చేరుకోవాలని ఆయన సూచించారు. అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి MRO కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం సమర్పిస్తారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమంకు ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించిందని, వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు అనపర్తి నియోజకవర్గంలో జరగబోయే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఢిల్లీ కారు బాంబు దాడి అమానుషం

**-తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**



**పోరుమామిళ్ల, నవంబర్ 11(అంకుశం పత్రిక):** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన భారీ పేలుడు పట్ల మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం రద్దీగా ఉండే చారిత్రాత్మక ఎర్రకోటకు అతి సమీపంలో ఓ కారులో భారీ పేలుడు సంభవించడం, దాని ధాటికి అనేక వాహనాలు బుగ్గిపాలు కావడం, తొమ్మిది నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతి కావడం అమానుషం, తీవ్ర బాధాకరం అన్నారు. 24 మందికి గాయాలయ్యాయని, వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనేయినట్లు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని వెంటనే కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ,మళ్ళీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక




**రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 11:** అనంతపురంలో జరిగిన జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ సీనియర్స్ క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సీనియర్ జట్టులో రాప్తాడు మండలం గొల్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలీట్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 26, 27, 28వ తేదిలలో విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ -19 కేటగిరి పోటీలలో 10వ తరగతి చదువుతున్న స్నేహవర్షిణి, దినేష్ కుమార్, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హర్షవర్ధన్, లోకనాథ్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను, కోచ్ ప్రసాద్ ను పాఠశాల ఎం.డి.కృష్ణ భరత్, కరస్పాడెంట్ కృష్ణసమీర, ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి అభినందించారు.

## విధుల్లో చేసిన సేవలే శాశ్వతం

**-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి**



**రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 11:** విధుల్లో చేసిన సేవలు శాశ్వతమని, ఉద్యోగం ఎక్కడ చేసినా కూడా మంచి పేరు పొందాలని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి సూచించారు. మండలంలో పనిచేసి ఇతర ప్రాంతాలకు పదోన్నతిపై బదిలీ అయిన ఉద్యోగులను మండల కన్వీనర్ పంపుకొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచులు సాకే తిరుపాలు, మిడతల శీనయ్య, బండి ఉజ్జినప్ప, శశికళ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్టతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాప్తాడు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి పొందిన సాకే ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు బి.మల్లికార్జున, దివాకర్, పరమేష్, మహేంద్రరెడ్డి, దుర్గాప్రసాద్ పదోన్నతి పై బదిలీ అయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు, ఏఓ భానురేఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్., పంచాయతీరాజ్ జేఈలు వరలక్ష్మి, కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.